GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శనివారం 16 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- 16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి)**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. లిపోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ

2లో



2లో

# పాఠశాల భవనాలు దేవాలయాలు గా ఉండాలి

- క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి ఆర్కిటెక్ట్ తో కలిసి ప్రభుత్వ పాఠశాల పరిశీలన
- పతి పాఠశాలను సర్వే చేసి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలి
- ట్రెడిషనల్, హిస్టారికల్ భవనాల లాగా పాఠశాల భవనాలు ఉండాలి
- ప్రతి మండల కేంద్రంలో అభివృద్ధి చేసే ఈ పాఠశాలలో 1000 మంది విద్యార్థులు చదివేల మౌలిక సదుపాయాల రూపకల్పన
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్' రెడ్డి

# చేపల చేరువా..

# ఆరోగ్య కేంద్రమా, పట్టించుకోరా...!

- ఇబ్బందులు పడుతున్న పట్టించుకొని అధికారులు
- అసౌకర్యాల నడుమ మునుగోడు ఆస్పత్రి
- దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్న రోగులు
- మురుగునీరు చేరి దుర్వాసన

పిచ్చిమొక్కలతో ది ఎరుకుపోయిన ఆస్పత్రి




2లో

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాలు అందరికీ పంపిణీ చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయ లకు పెంచి, వానాకాలం పంటకు ఖమ్మం జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు. యాసంగి సీజన్ లో 34 వేల 305 మంది రైతుల వద్ద నుండి రూ.545 కోట్ల విలువ గల 23 లక్షల 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. మద్దుల పల్లిలో 19 కోట్ల 95 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశామని, ఖమ్మంలో 155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 16 వేల 153 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో 2 లక్షల 29 వేల 34 కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 150 కోట్ల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను డివిజన్లలోఅందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజుల పాలెం గ్రామం, కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టాం. బోనకల్ మండలంలోని 22 గ్రామాలను సోలార్ విద్యుత్ సరఫరా చేసి సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద జిల్లాలో రాబోయే 3



సంవత్సరాలలో జిల్లాలోని 11 వేల 785 రైతులకు చెందిన 27 వేల 447 ఎకరాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద 35 వేల 645 మందికి 93 కోట్ల 50 లక్షల 82 వేల 840 రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రులు, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని, బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించామని, 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని, శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర ప్రాంతంలో ఎర్రుపాలెం, మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 లోని 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3 లక్షల 28 వేల 853 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించబడుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచు కొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు, 1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేసామని, మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కెనాల్ పనులు 107 కోట్ల 65 లక్షలతో మంజూరు చేసామని, మున్నేరు నది ఇరువైపులా 525 కోట్ల 36 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టామని డిప్యూటి సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో 9 లక్షల రూపాయలను ఖర్చు చేస్తూ జిల్లాలోని 248 ఉన్నత పాఠశాల్లో 759 డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నా మని, జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 కోట్ల 96 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులను చేపట్టామని అన్నారు.

## చేపల చెరువా.. ఆరోగ్య కేంద్రమా, పట్టించుకోరా...!

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు ప్రభుత్వ ఆస్పత్రి ఆ సౌకర్యాలతో కొట్టుమిట్టాడుతోంది. చినుకుపడితే చాలు అదో చేపల చెరువులా మారిపోతుంది..ఆస్పత్రి మొత్తం పిచ్చి మొక్కలతో నిండుకొని ఉంది..రోడ్డు వెడల్పు పనుల్లో తవ్విన గుంతలు , అలాగే వదిలిపెట్టడంతో నీరు ఆగి దుర్వాసన వెదజల్లుతుంది.అస్పత్రిలో దోమల బెడద.మౌలిక సదుపాయాలు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్న వైనం..అస్పత్రిలో మరుగుదొడ్లు సరిగలేవు,మంచినీటి ట్యాంక్ ఉండి కూడా నీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రక్త నమూనాలు సేకరించడానికి పరీక్షకు సరిపడా పరికరాలు లేక వెనుదిరిగిపోతున్నారు.అందుబాటులో ఆస్పత్రి ఉండి ప్రైవేట్ ఆస్పత్రి ఆశ్రయిస్తున్న ప్రజలు..స్థానిక ఎమ్మెల్యే .ఉన్నత అధికారులు వెంటనే అస్పత్రిని సందర్శించి అస్పత్రిలో సౌకర్యాలు కల్పించి రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని,అస్పత్రిలో పనిచే సిబ్బంది సమయపాలన పాటించి వైద్య సేవలు అందించేలా చూడాలని,ఆస్పత్రి చుట్టూ ,పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు..



# పాఠశాల భవనాలు దేవాలయాలు గా ఉండాలి

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు... ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల పైన పలుమార్లు సమీక్షలు నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మౌలిక సదుపాయాల కల్పన తప్పనిసరి అని నిర్ణయానికి వచ్చారు... దీంట్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు... మొదటగా మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి శుక్రవారం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళితో కలిసి నాంపల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పక్కనే ఉన్న సబ్ స్టేషన్ స్థలాన్ని కూడా పరిశీలించారు.. ప్రతి పాఠశాలను సర్వే చేయించి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాలని, పాఠశాల భవనాలను చూస్తే దేవాలయాలు గా ఉండాలని, మండల కేంద్రాలలో నిర్మించే క్లస్టర్ పాఠశాల ట్రెడిషనల్ హిస్టారికల్ భవనాల లాగా ఉండేలా ప్రణాళికలు రూపొందించబోతున్నామన్నారు... ఈ క్లస్టర్ పాఠశాలల్లో సహజ వెలుతురు ఉండేలా, మెయింటెనెన్స్ ఫ్రీ ఉండేలా నిర్మాణాలు ఉంటాయని... వాస్తు ప్రకారం నిర్మించే ఈ భవనాలలోకి వస్తే దేవాలయాలలోకి వచ్చే ఫీలింగ్ కలగాలని అభిప్రాయపడ్డారు.. మండల కేంద్రాలలో అభివృద్ధి చేసే ఈ క్లస్టర్ పాఠశాలల ను ఆర్కిటెక్ట్ మురళికి దగ్గరుండి చూయించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము బిక్షం, మాజీ సర్పంచ్ లు కోరే యాదయ్య, అంగిరేకుల పాండు, దామెర యాదయ్య, కాటం వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, సీనియర్ నాయకులు ఎస్ కే చాంద్ పాషా, వీరమల్ల సందీప్, రామలింగం, జంపాల సైదులు, కామిశెట్టి యాదయ్య చత్రపతి, కోరే కిషన్, కోరే శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామని చెందిన మార్యల లింగయ్య సతీమణి కళమ్మ ఇటీవలే మృతి చెందింది. వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారిగా గుర్తించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 25 వేల రూపాయలు, చిలకరాజు జ్యోతి ఇటీవలే అనార్యోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 10 వేల రూపాయలు పేదల పెన్నిధి జన హృదయ నేత చలమల్ల కృష్ణ రెడ్డి సహకారంతో కార్యకర్తలు నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ నర్సింహ, మహిళ సంగం అధ్యక్షురాలు దూడల సక్కు బాయ్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ మాజీ చేర్మెన్ వెనుముల జగన్ రెడ్డి, చలమల్ల యువసేన అధ్యక్షులు శ్రీరామోజు హరికుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు



పగిళ్ళ శ్రీను,గ్రామస్థులు కట్టెల మల్లేష్,కట్టెల సత్తయ్య,చిలకరాజు శివ, చిలకరాజు అనిల్, చర్లపల్లి యాదయ్య, చిలకరాజు రాంబాబు, మర్యాల శ్రీను, చిలకరాజు ఆంజనేయులు, పగిల్ల సురేష్ , తదితరలున్నారు

# శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



సేవా ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఆర్ నరేష్ కుమార్.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** ప్రతి భారతీయుడు స్వామి వివేకానందునిలా సుభాష్ చంద్రబోస్ ల తయారైనప్పుడే మన భారతదేశం ప్రపంచంలో మరింత కీర్తిని సాధిస్తుందని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ కార్యాలయం వద్ద మువ్వన్నెల భారతీయ జాతీయ పతాకాన్ని అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన త్యాగదనుల మాదిరిగా నీతి నిజాయితీగా ఉన్నప్పుడు గ్రామాలన్నీ అభివృద్ధి అవుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ యువకులు దేశభక్తుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను సమాజానికి అందించాలని కోరారు. సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించినప్పుడు భారతదేశం అగ్రగామిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్, కార్తీక్, వేనేంద్ర చారి. మహేందర్ రెడ్డి ఎల్ బి కే కరాటే అకాడమీ ఫౌండర్ రవీందర్ లంటు, మాజీ వార్డ్ మెంబర్ ఎం నాగమణి, సభ్యులు ధీరజ్ కుమార్, సత్తి యాదవ్, శేఖర్ గౌడ్, దత్తు కుమార్, సుజాత, అనురాధ, టింకు, సందీప్ నాయకులు తౌఫిక్, నవీన్ కుమార్, గురుస్వామి నాగభూషణం కాలనీవాసులు జంగయ్య, నర్సింలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వచ్చిన వారందరికీ స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# దేశాభివృద్ధి దేశ క్షేమము కొరకు క్రైస్తవుల స్తుతియాగం

కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు పాస్టర్ యేసయ్య

**కోదాడ ఆగస్టు 15 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా స్తుతియాగం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు . అసోసియేషన్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మన దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేశము స్వస్థత కలిగి వ్యాదులు విస్తరించకుండా, దేశంలో ఉగ్ర కుట్రలు, కరువు కాటకాలు లేకుండా, సమస్త ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, దేశాన్ని పాలించే నాయకులు, అధికారులు, దేశానికి దేశ అభివృద్ధికి వెన్నుముకైన రైతులు, పారిశ్రామికవేత్తలు, సైంటిస్టులు, వైద్యులు, మొదలగు రాష్ట్ర దేశ ప్రభుత్వ యంత్రాంగము కొరకు, క్రైస్తవ సంఘాలు ప్రత్యేకంగా ప్రార్థనలు చేస్తూ దేవదేవునికి స్తుతియాగము చేయాలని, అలాగే ప్రత్యేకంగా క్రైస్తవుల కొరకు సమాధుల స్థలం కొరకు కూడా ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని



ఆయన తెలిపారు. కావున రేపు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ క్షేమం కోసం ప్రార్థించే ప్రార్థన యోధులు కోదాడ బాప్టిస్ట్ చర్చి ఆవరణములో ప్రత్యేక ప్రార్ధనలు (యాగం) చేయుటకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి క్రైస్తవ పెద్దలు నాయకులు విశ్వాసులు అనేకమంది క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో

### డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేషధారణలో విద్యార్థి ఆఫ్ఫాన్

**చౌటుప్పల్, ఆగష్టు 15,(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కృష్ణవేణి హై స్కూల్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేషధారణలో సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన విద్యార్థి ఆఫ్ఫాన్ ను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం...




# సూరారం గ్రామపంచాయతీ ఆవరణంలో జెండా ఆవిష్కరణ

జెండా ఆవిష్కరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహదేవ్పూర్ మండలం సూరార గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయగీతాన్ని అలాపించారు. అనంతరం మహనీయులకు నివాళులు అర్పించి, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామపంచాయతీ సర్పంచులు నాగుల లక్ష్మారెడ్డి, చర్ల రమేష్ రెడ్డి, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ములకల శ్రీనివాసరెడ్డి మాజీ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు స్థానిక జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రవీందర్ (ఇంచార్జి) మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎర్రయ్య, అంగన్వాడీ స్థానిక కార్యకర్తలు గ్రామపంచాయతీ కారోబార్ వంగల రాజమౌళి, శ్రీశైలం మరియూ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హమాలీలకు బట్టలు పంపిణీ చేసిన

మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్

**రామడుగు, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండలం గోపాల్రావుపేట వ్యవసాయ మార్కెట్ లో స్వాతంత్ర దినోత్సవం



సందర్భంగా జెండా అవిష్కరణ చేసి అనంతరం మార్కెట్ లోని 70 మంది హమలిలకు బట్టలు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పిండి సత్యం రెడ్డి, మార్కెట్ సుపర్ వైజర్ రాజేశం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజి ఎంపిపి జవ్వాజి హరిష్, దేశరాజుపల్లి మాజి సర్పంచ్ కోల రమేష్, గోపాల్ రావుపేట ఎంపిటిసి ఎడవెల్లి నరేందర్ రెడ్డి, డైరక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మార్కెట్ సిబ్బంది హమళిలు తదితరులు పాల్గోన్నారు.

# ఉత్తమ ఎంపీడీవో గా నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య ఖమ్మం జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓ గా 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం లో జరిగిన



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. మండలం లో పారిశుద్ధ్యం త్రాగునీటి సరఫరా పట్ల ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఈ అవార్డు లభించింది. నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య కు అవార్డు రావడం పట్ల సిపిఐ మండల కార్యదర్శి మరి శెట్టి వెంకటేశ్వరరావు బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు వాసం రాజేంద్ర ప్రసాద్ పలు పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

# మునుగోడులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ఎంపీపీఎస్ మునుగోడులో ఆకట్టుకున్న నృత్యాలు
- జాతీయ నాయకుల వేషాదరణలో ర్యాలీ
- విద్యార్థులకు బహుమతులు అందజేసిన వేదిరే జితేందర్ రెడ్డి
- పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేసిన ఎస్సై ఇరుగు రవి కుమార్

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** మునుగోడు మండల వ్యాప్తంగా 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు,పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషాదరణలో ర్యాలీ నిర్వహించి,పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి..పాఠశాలలో వివిధ జాతీయ నాయకుల చిత్రాలు,విద్యాభ్యాసానికి సంబంధించిన బొమ్మలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996/97 కి సంబంధించిన పూర్వ విద్యార్థులు 40 వేల రూపాయలతో వేయించడం జరుగుతుంది..అట్టి నగదును ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్ కు అందజేశారు..స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి బహుమతులు అందజేశారు.. డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,,ఇంచార్జీ తహశీల్దార్ నరేష్, ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్,ఎస్సై ఇరుగు రవి కుమార్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్, కె సత్తిరెడ్డి, రత్నయ్య,, మాదగోని బిక్షం గౌడ్,కొంపల్లి చంద్రమౌళి,ఎలిజబెత్ రాణి,ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ బొడ్డు నాగరాజు గౌడ్, ఆరెళ్ల సైదులు,,పల్లెర్ల శ్రీకాంత్, కొంగరి కృపానంద ,దుబ్బ పురుషోత్తం ,రాజు పాల్గొన్నారు..




# రజక సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాని ఆవిష్కరించిన అధ్యక్షులు ఉప్పల వెంకటేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతమాత స్వేచ్ఛ వాయువుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి అన్నారు, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం ఆకాంక్షిస్తూ రజక సంఘం సభ్యులకు,పెద్దలకు 79 వ స్వాతంత్ర్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి వెంకటేష్, ఏపూరి గోపాలు, ఏపూరి బిక్షపతి, లింగంపల్లి నరసింహ, రాచకొండ రాహుల్, ఉప్పల మణిదీప్, ఏపూరి యోగి, ఉప్పల ప్రణయ్, ఉప్పల బన్నీ తదితరులు పాల్గొన్నారుం

# గుండాల మండలంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: భారత స్వతంత్ర 79వ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ ఎస్ హరికృష్ణ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో డి దేవేందర్ రావు స్థానిక ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు సిరిపురం దశరథ టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏ ఈ నర్సయ్య చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ దూదక ఉప్పలయ్య పశు సంవర్ధక శాఖ కార్యాలయం వద్ద వైద్యాధికారి యాకూబ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై తేజం రెడ్డి ఎస్బిఐ వద్ద మేనేజర్ ఎస్ స్వనీత సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ లింగాల బిక్షం కస్తూర్బా గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి రాము బిజెపి పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు విజయ రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మునోహర్ రైతు వేదిక వద్ద ఏవో క్రాంతి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలోచించారు అనంతరం మహనీయులకు నివాళులు అర్పించి స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి మద్దుల బాల్రెడ్డి మాదరా బోయిన రాంమలు మధ్య పురం రాజు బొబ్బూరి సుధాకర్ గిరికత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సత్యమేవ జయతే సేవాసమితి ఆధ్వర్యంలో 200 జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

**కోదాడ ఆగస్టు 15 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ, : 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యమేవ జయతే సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక నాదెళ్ళ సత్య అనంతలక్ష్మి నిలయము నుండి 100 అడుగుల జాతీయ జెండా వరకు 20 ట్రాక్టర్లు 200 బైకులతో అమరులైన స్వతంత్ర సమరయోధులకు, అమరులైన సైనికులకు, దేశానికి వెన్నుముకైనా రైతన్నలకు సంఘీభావంగా రిటైర్డ్ ఆర్మీ వారితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాదెళ్ళ బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర తొ లి మలి దశల ఉద్యమంలో, అలు పెరగక పోరాడిన దేశ పోరు కెరటాలకు,స్వేచ్ఛా పిపాసుల కు,ఆత్మగౌరవ పతాకాలకు, త్యాగ ధనులకు,స్వాతంత్ర్య సమరయో ధులకు, అమరవీరుల కుటుంబా లకు, కర్షక, కార్మికులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. రెండు శతాబ్దాలపాటు జరిగిన మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో, నవయువకులు ఉరికొయ్యలనెక్కారు, చెరసాలల్లో బంధీ లు చేయబడ్డారు, ఒకవైపు శాంతి యుత పోరాటం, మరోవైపు గెరిల్లా యుద్ధ తంత్రాలు, మిలటరీ ఆపరే షన్లతో బ్రిటీషు వారితో ఊపిరి సల పని పోరాటాలు చేశారు. ఈ దేశ బానిస సంకెళ్లను తెంచిన ఎందరో పోరాట యోధుల త్యాగఫలం మ నం అనుభవిస్తున్న ఈ స్వాతం త్ర్యం. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్,భగత్ సింగ్, జవహర్ లాల్ నె హ్రూ, బాబు రాజేంద్ర ప్రసాద్ వంటి ఎందరో మహనీయుల పోరుఫలితం ఈనాటి మన స్వాతంత్ర్యం. భారత రాజ్యాంగ శిల్పంలో ప్రపం చంలోని మానవతా సూత్రాలన్నీ ఇమడ్చడమే కాదు, భారత దేశాన్ని..ప్రపంచపటంలో లౌకిక ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన ఘనత మనబాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ ది. వారి స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ ర్యాలీలో 200 జాతీయ జెండాలు దేశభక్తి పాటలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీలు డా,, చంద్రశేఖర్, డా,, గుండా మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు బత్తినేని హనుమంతరావు, గుండపనేని పద్మావతి నాగేశ్వరరావు, బత్తినేని వెంకటేశ్వరరావు, చందా నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# మువ్వన్నెల జెండాలతో భారీ ర్యాలీ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో మువ్వన్నెల జెండాలతో గ్రామస్తులు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సామ సవేందర్ రెడ్డి గత మూడు రోజుల నుండి గ్రామస్తులను చైతన్య పరిచి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో గ్రామస్తులు పాల్గొనాలని కృషి చేశారు. గ్రామస్తులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు విద్యార్థులు ప్రతి ఒక్కరు మువ్వన్నెల జెండా చేతబట్టి బ్యాండ్, డప్పు వాయిద్యాలతో దేశభక్తి గీతాలు పాడుతూ గ్రామంలోని వీధుల వెంట భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రజలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయుడు సవేందర్ రెడ్డి ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.





## మండలంలో నూతన రేట్ల పట్టిక ఆవిష్కరణ

**నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి (టేకుమట్ల):** జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలం నాయి బ్రాహ్మణుల జీవనోపాధి రక్షణను దృష్టిలో ఉంచుకొని శ్రీ లక్ష్మీనరసింహ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన రేట్ల పట్టికను ఆవిష్కరించి,రేట్ల పట్టికను అమల్లోకి తీసుకురానున్నట్లు మండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారినా కూడా కనీస జీవనోపాధి లేని పరిస్థితుల్లో ఉన్న నాయి బ్రాహ్మణుల బాధలను దృష్టిలో ఉంచుకొని ఈ రేట్ల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెరిగిన ధరలు, సామాన్య ఖర్చులతో జీవితాన్ని గడపడం కష్టంగా మారిందని, అందువల్ల మండల ప్రజలు ఈ రేట్లను అర్థవంతంగా స్వీకరించాలని కోరారు. ఈ రేట్ల పట్టికను మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, కోశాధికారి నీలిగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేడిపెల్లి మొగిలి, మురహరి రవి, చెన్న సరత్వం, గౌరవ అధ్యక్షులు మేడిపెల్లి సారయ్య, ముఖ్య సలహాదారులు సోన్నాయిల మల్లయ్య, మురహరి సాంబయ్య, మేడిపల్లి సారయ్య, నిడిగొండ సంతోష్, నిడిగొండ సుధాకర్, యూత్ నాయకులు మేడిపెల్లి శివ కోటి, ముత్యాల రాజు మరియు మండల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## మార్చాల గ్రామ బీసీ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షునిగా పలుస కాశయ్య గౌడ్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని మార్చల గ్రామ బీసీ నూతన కమిటీని శుక్రవారం మార్చాల గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ బీసీ గౌరవ అధ్యక్షులుగా లక్ష్మయ్య అధ్యక్షునిగా పలుస కాశయ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా పాండు, ఉపాధ్యక్షులుగా గౌసుద్దీన్, శ్రీనివాసులు, శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్, రామకృష్ణ, రాజశేఖర్, పరమేష్, నరేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగం, ఆర్థిక రాజకీయాలలో బీసీలకు 42% స్థానిక ఎలక్షన్లలో రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం చేస్తామన్నారు. బీసీల ఆత్మ గౌరవాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతో పాటు గ్రామంలో బీసీ కుటుంబాలకు విద్య ఆర్థిక అంశాలలో చేయూత నివ్వటం కోసమే ఈ నూతన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగానే బీసీ నిరుపేద కుటుంబాలకు విద్యాపరంగా ఆర్థిక పరంగా చేయూత నివ్వటం కోసమే మొదటి తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, అమ్రాబాద్ సురేష్, నరేష్ గౌడ్, వెంకటయ్య, నిజాముద్దీన్, బాలకృష్ణయ్య గౌడ్, ఆంజనేయులు, రవి, సాయిరాం, ఆవ రవి సాయి ఖాజా, రమేష్, జంగయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ వ్యాపారవేత్తకు అరుదైన గౌరవం

**ఎర్రకోట నుండి ఆహ్వానం అందుకున్న యువ పారిశ్రామికవేత్త మహేష్ గోగర్ల**

**ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న మిక్కీ ఫౌండం**

**మిక్కీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడుము ఉమాపతి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మిక్కీ మాదిగ ఇండస్ట్రియల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫౌండర్ మహేష్ గోగర్లకు అరుదైన గౌరవం దక్కింది. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎర్రకోట నుండి మన షు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మహేష్ గోకర్లకు ఆహ్వానం అందింది. శుక్రవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకునే అవకాశం లభించింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి యువ పారిశ్రామికవేత్త గోగర్ల మహేష్ కు అవార్డు దక్కడం అభినందనీయమని తెలుగు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రధాన కార్యదర్శి బుడుమ ఉమాపతి, రాష్ట అధ్యక్షులు తక్కల విప్లవ చంద్ర గాంధీ, మిక్కీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా వ్యాపారవేత్తలుగా రాణిస్తున్న 100 కంపెనీలను ఉత్తమ ఏంటర్ ఫెన్యూర్ అవార్డుకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని వారు అన్నారు. 100 స్టార్ట్ ఆఫ్ కంపెనీలో తెలుగు రాష్ట్రాల నుంచి మన షు స్టార్ట్ అఫ్ కంపెనీ ఎంపిక కావడం అభినందనీయమని



వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మిక్కీ మాదిగ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ మాదిగ సామాజిక వర్గం వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని వారన్నారు. అనతి కాలంలోనే నూతన వ్యాపారవేత్తగా ఎదిగిన మనసు అధినేత మహేష్ గోగర్లను ఆదర్శంగా తీసుకొని యువత పారిశ్రామిక రంగంలో రాణించాలని మిక్కి రాష్ట్ర అధ్యక్షులు టి. విప్లవ్ గాంధీ, ప్రధాన కార్యదర్శి ఉమాపతి ఆకాంక్షించారు.

# మృతుల కుటుంబాలకు అండగా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా వాసుదేవపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్ తండ్రి పాత్లావత్ సక్రియా గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న మరొక్షణమే దశరథ్ నాయక్ వాసుదేవ్ పూర్ చేరుకొని స్థానిక నాయకులతో కలిసి సక్రియ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సక్రియ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సక్రియ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మాజీ సర్పంచ్ నరేందర్ తో పాటు వారి కుటుంబాన్ని ఓదార్చి, వారి కుటుంబంలో మనోధైర్యాన్ని నింపారు. అనంతరం దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి నేరుగా మాధారం గ్రామానికి చేరుకున్నారు. మాదారంలో గ్రామంలో గురువారం సాయంత్రం ఆమంచ కృష్ణయ్య అనే రైతు పొలంలో మృతి చెందారు. ముందుగా వారి కుటుంబాన్ని పరామర్శించి కృష్ణ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గురువారం సాయంత్రం కృష్ణయ్య తన వ్యవసాయ పొలంలో కరిగెటు దున్నతుండగా ట్రాక్టర్ తిరగబడి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. అనంతరం కృష్ణయ్య మృతదేహానికి పూలమాలయసి నివాళులర్పించారు.



తదుపరి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కృష్ణయ్య కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యుల్లో మన ధైర్యాన్ని నింపి కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం మైసిగండి గ్రామపంచాయతికి చెందిన కెతావత్ చందన్ మాతృమూర్తి కెతావత్ సాలీ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్నారు. సాలి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సులోచన సాయిలు హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్, మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్, సక్రి, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గణేష్, నాయకులు కృష్ణయ్య, బాలకృష్ణ, రాజేందర్ యాదవ్, జలీల్, నరేష్, గణేష్, మహేందర్, చందు, శ్రీను, మల్లేష్, గోపాల్, శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొహమ్మద్ బీయమ్మ జ్ఞాపకార్థము మహమ్మద్ జహంగీర్ ఫాతిమా దంపతులు శుక్రవారం ఆ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొని 20,000 రూపాయలు విలువైన బహుమతులను పంపిణీ చేశారు. అదేవిధంగా బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు క్యారం బోర్డులను పంపిణీ చేసినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఒకటో వార్డులో వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేస్తూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ సైదా నాయక్, పాఠశాల ఇంచార్జ్ గీత, మామిడి రాములు, మామిడి విష్ణు, లోడ్ రామకృష్ణ, లోడ్ యాదయ్య, పాకాల చంద్రయ్య, పొలిమేర దశరథ, మహమ్మద్ షాహిద్, మొహమ్మద్ జాహిద్, మొహమ్మద్ శానవాస్, మొహమ్మద్ అమనుల్లా, మొహమ్మద్ ఇంతియాజ్, మామిడి అశోక్, మామిడి స్వామి తదితరులు పాల్గొన్నారు



# చదువుతోనే సమాజంలో గుర్తింపు

- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదవాలి
- కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన కోసం నిరంతరం కష్టపడి చదవాలని, చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బైపిసి టాపర్స్ సమీరా, యాస్మిన్, రాణి, భవ్య, ఎంపీసీ టాపర్స్ హరిణి, సమ్రీన్ మాసూమ్, యాసమీన్ బేగం, ద్వితీయ సంవత్సరం బైపిసి టాపర్స్ ముస్కాన్ ఖాతున్, అక్షయ, అయేషా సిద్దికా, రెహానా బేగం, ఎంపీసీ టాపర్స్ సమ్రీన్, హన్సిక, ముస్కాన్ లకు శాలువాలతో సన్మానించి కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ సోఫి సమకూర్చిన నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాల స్థాయి నుంచే నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యాన్ని అధిరోహించిన్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు



పౌష్టికాహారాన్ని అందిస్తూ, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న మౌళిక వసతులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ, అధ్యాపక సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్, మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, బాలునాయక్, చిత్తారి శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, పుస్తకాల రాహుల్, సంతయాదవ్, ఆరిఫ్, జిలాని, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి: వేపూరి తిరుపతమ్మ సుధీర్

**కోదాడ ఆగస్టు 15 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ, : భారత స్వతంత్ర పోరాటంలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జాతీయ జెండాను ఎగరవేసి ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానే మనకు తెలంగాణ రా ష్ట్రం ఏర్పాటు జరిగిందన్నసత్యా న్ని మనమంతా గుర్తు చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.మనం చేసేది పోరాటం,మనం తెచ్చేది స్వా తంత్ర్యం అది మన జన్మహక్కు అ ని చెప్పిన మహా కవి దాశరథి మా టలను నిజం చేస్తూ దశాబ్దాల ఉ మ్మడి పాలనకు విముక్తి కల్పిస్తూ మన పోరాటాన్ని గౌరవిస్తూ సో నియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రా ష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఘట్టంలో సోని యా గాంధీకి ఎన్ని ఇబ్బందులు, ఆ టంకాలు ఎదురయ్యాయో మీకం దరికి తెలిసిందే. అయినప్పటికి త ల్లిమనసుతో మన పోరాటాన్ని అ ర్థం



చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సారథ్యంలో మార్కెట్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు అధికారులకు ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేస్ చైర్మన్ బషీర్, మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, సత్య బాబు, డైరెక్టర్లు వీరబాబు, సూర్యం, వెంకటరెడ్డి, శ్రీను, శ్రీనివాస్, మనెమ్మ, సెలక్షన్ గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను పాలక పక్షాలు కాలరాస్తున్నాయి

- సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను పాలక పక్షాలు కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు జరిగిన ఐడియల్ యూనియన్( సిఐటియు) జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎనిమిది గంటల పని విధానాలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వస్తి చెప్పి ,12 గంటల పని విధానానికి ఒడిగడితే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటల పని విధానానికి వంతపాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను శ్రమదోపిడికి గురిచేస్తున్నాయని విమర్శించారు. కంపెనీలో 35 ఏళ్ల పాటు పని చేసి, పదవి విరమణ పొందుతున్న మంద శంకరయ్య ను శాలువా కప్పి సన్మానించారు. పబ్బు స్వామి అధ్యక్షతన జరిగిన ఈ



కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నాగయ్య, నాయకులు నరసింహ, వెంకటేశం ,జంగయ్య, సత్తయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బహుమతులు అందించిన

- అంతటి పారిజాత నరసింహా

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శాశ్వత ధాత అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని వారి అమ్మానాన్న అంతటి సత్తెమ్మ అచ్చయ్య గౌడ్ ల జ్ఞాపకార్థం గా క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెచ్ఎం నరసింహారెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, చైర్మన్ అంకాల అశ్విని స్వామి, ఆరూరి సోమయ్య, జింకల లింగస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా విద్యాసాగర్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వాసా విద్యాసాగర్ ఆవిష్కరించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పందిరి రమేష్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, బుస్సా శ్రీనివాస్, వాస రామ్మోహన్, కలకుంట్ల రవి, బెలిదె సత్యనారాయణ, ఇమ్మడి వెంకన్న, ప్రొద్దుటూరు హరిశంకర్, బుద్ధ కృష్ణమూర్తి, జగిని వెంకన్న, ప్రొద్దుటూరు కిరణ్ కుమార్, వాస రమేష్, శీలా సత్యనారాయణ, గజ్జల భాస్కర్, వనమా ప్రవీణ్, పోలా నవీన్, ప్రొద్దుటూరు రాజ శంకర్, బోనాల లక్ష్మీనారాయణ, మహిళా నాయకురాలు బెలిదె నర్మద, పందిరి గీత, వాసా రాజేశ్వరి, వనమా హైమా అరుంధతి, వాసా రాధ, బోనాల పద్మ, చందా నాగలక్ష్మి, బుద్ధ విమల, ప్రొద్దుటూరు కల్పన, వాసా జ్యోతి పోల దనమ్మ తదితరులున్నారు.






## ప్రతి పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలి..

■ నేషనల్ కమిషనర్ డాక్టర్ సుకుమారా

**కేశంపేట,( క్రైమ్ మిర్రర్):** ప్రతి పౌరుడు మన భారతదేశం పై దేశభక్తిని అలవర్చుకోవాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ కమిషనర్ డాక్టర్ సుకుమారా అన్నారు. మండల కేంద్రంలోని ఎడ్యు కాన్ పాఠశాలలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏ విధంగా లభించిందో విద్యార్థులకు వివరించారు.ప్రతి ఒక్కరూ దేశానికి సేవ చేయడానికి సిద్ధపడాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థినిలు చేసినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, విద్యార్థులు పిరమిడ్ విన్యాసాలను చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యు కాన్ అకాడమీ డైరెక్టర్స్ నిరంజన్ శాస్త్రి,కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీమతి ఉషశ్విని,ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత, పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు,పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ నాగం జయసుధ,పశు వైద్యశాలలో డాక్టర్ రవికుమార్,పిహెచ్చి లో డాక్టర్ సందీప్, ఎమ్మార్సీలో ఎంఈఓ రాములు నాయక్, పెదనెమిల గ్రామపంచాయతీలో స్పెషల్ అధికారిని శశికళ, ఎర్రపహాడు లో చరణ్ నాయక్ ఎగురవేశారు. వివిధ ప్రాంతాలలో జరిగిన స్వాతంత్ర వేడుకలలో పిఏసిఎస్ డైరెక్టర్లు కాసోజు మదనాచారి,మాతంగి వెంకన్న,పసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలోని బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి, టౌన్ అధ్యక్షుడు పానుగంటి వెంకటయ్య, గౌడ్, మాలు మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, ఎస్కే చాంద్ పాషా సంఘం గణేష్, ఈద శేఖర్, కోరే కిషన్, కలకొండ దుర్గయ్య, కామనబోయిన యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండల యాదవ్, యాదయ్య, కస్తూరి గోవర్ధన్, విరమల్ల సందీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదెపాక నాగరాజు, సోషల్ మీడియా కామిశెట్టి యాదయ్య చత్రపతి, కోరే శివ, మహిళా నాయకురాలు బిరుదోజు ఉష అరుణ తది తరులు పాల్గొన్నారు.

# మునుగోడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 - 25 సంవత్సరం పదవ తరగతిలో పాఠశాల ప్రథమ స్థానం పొందిన విద్యార్థి చొల్లేటి శ్రీనివాస్ కు నగదు బహుమతిగా పదివేల రూపాయలను,పాఠశాల పూర్వ విద్యార్థి (1983 84 ) బ్యాచ్ వ్యాపారవేత్త మిరియాల శ్రీనివాస్ అందజేశారు. ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని పందుల శివానికి 5000 రూపాయల నగదు పురస్కారమును,ఈ పాఠశాల పూర్వ విద్యార్థి మరియు ఈ పాఠశాలలోనే పనిచేస్తున్న సీనియర్ గణిత ఉపాధ్యాయులు కున్ రెడ్డి సత్తిరెడ్డి అందజేశారు. మిరియాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ,పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల పురోగతికి తమ వంతు కృషి సహకారం అందించాలని కోరారు..పాఠశాల ఉపాధ్యాయులు దాత కున్ రెడ్డి సత్తిరెడ్డి మాట్లాడుతూ.. తమ బ్యాచ్ 1983 - 84 బ్యాచ్ గత సంవత్సరం కూడా 2023 - 24 లో కూడా ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థికి బీసం శివానికి 10000 రూపాయల నగదు



బహుమతి అందజేశామన్నారు. ఇది ఇలాగే ప్రతి సంవత్సరం తమ బ్యాచ్ పూర్వ విద్యార్థుల చేత కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు డి వెంకటేశ్వర్లు, చంద్రస్వామి, వెంకట్ రెడ్డి ,అన్నపరెడ్డి, రత్నయ్య, విద్యాసాగర్, బాబురావు, ఉపేందర్ ,సత్తయ్య, హేమలత సవిత తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య ఉండకూడదు

■ ప్రతి తండాలో రక్షిత త్రాగునీటి శుద్ధికేంద్రాల ఏర్పాటుకు కృషి

■ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య లేకుండా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్షిత మంచినీటి ప్లాంట్లను ఏర్పాటుకు కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ తండాలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో రూ.1,50,000లతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. శుక్రవారం తర్నికల్ తండాలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తండాలో గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు రక్షిత త్రాగునీటికై ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తర్నికల్ తండా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రక్షిత త్రాగునీటిని అందించడం జరిగిందని, ప్రతి తండాలో కూడా ముఖ్యంగా రక్షిత త్రాగునీటి సమస్య ఉందని, ఫ్లోరైడ్ నీటి వలన దీర్ఘకాలిక సమస్యల బారిన పడుతున్నారని, నా లక్ష్యం ప్రతి మారుమూల తండాలో ఫ్లోరైడ్ సమస్యను అధిగమించేందుకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత రక్షిత త్రాగునీటి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి తండాను, ప్రతి గ్రామాన్ని పూర్తిగా ఫ్లోరైడ్ రహితంగా మార్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే తండాలో నిర్మాణంలో నూతన దేవాలయాన్ని సందర్శించి




అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు మా తండాకు సురక్షితమైన త్రాగునీటిని అందించి, గ్రామ ప్రజల ఆరోగ్యంతో పాటు.. నిర్మాణంలో ఉన్న దేవాలయానికి సహకారానికి ముందుకొచ్చి అన్ని రకాలుగా తండా అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు పవన కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సోప్ల నాయక్, రాజు నాయక్, దీప్ల నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజునాయక్, గోపాల్, చిన్నా, వినోద్, గణేష్, మునియా, తులసి రామ్, ప్రవీణ్, వినోద్, పవన్, ఆనంద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు నగదు బహుమతిలు అందించిన రిటైర్డ్ ఉద్యోగులు

**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూరు యూనియన్ సభ్యులు శ్రీరంగం నరసయ్య జక్కుల బిక్షమయ్య బోనగిరి మల్లయ్యలు మాట్లాడుతూ విద్య సమాజ ప్రగతికి మూలం అని విద్యార్థులు ఇష్టంగా చదువుకొని తమ కుటుంబానికి సమాజానికి మంచి పేరు తేవాలని అన్నారు శుక్రవారం గుండాల ప్రభుత్వ పాఠశాలలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందించారు. మండలస్థాయి ప్రథమ స్థానంలో అండెం కరుణశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల, ద్వితీయ స్థానంలో పేరమ నితీశ్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మజాల, తృతీయ స్థానంలో ఎండి ఆఫ్రిన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ ఉపాధ్యాయ బృందం సిఆర్పి జగన్మోహన్ లింగయ్య తో ఏపిపిసి అధ్యక్షులు, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.**



**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కేశంపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల లో ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఎంపీడీవో కార్యాలయం ముందర ఎంపీడీవో ఎంపీ ఓ కిష్టయ్య,తహసిల్దార్ కార్యాలయం ముందర ఆజం అలీ, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్స్పెక్టర్ నరహరి తో పాటు సిబ్బంది, ఆయా కార్యాలయాల ఎదుట అధికారులు, మండలంలో ప్రతి గ్రామపంచాయతీ లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,పాఠశాలలో ఉపాధ్యాయులు,వివిధ గ్రామాలలో యువజన సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ పతాకానికి వందనం చేశారు. మండలంలో ఆయా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను చూపరులకు ఆనందాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమంలో అధికారులు,వివిధ పార్టీల కు చెందిన నాయకులు,యువజన సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది ఎం ఎ రహీం సేవలు మరువలేనివి




**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది ఎంఎ రహీం హాజరయ్యారు ఈసందర్భంగా రహీమ్ తన సొంత గ్రామానికి చేస్తున్న సేవలు అమోఘం అని ఆగ్రామ ప్రజలు కొనియాడుతున్నారు అడ్వకేట్ రహీం మాట్లాడుతూ మహనీయుల త్యాగాల యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు అనంతరం తన సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అంటూ వచ్చే 2026 సంవత్సరంలో సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం కోసం తనవంతు కృషి చేస్తామన్నారు ఈసందర్భంగా తన సొంత గ్రామమైన సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు వాటర్ బాటిల్, ఐడికార్డ్స్, స్టడీ చైర్స్, డిస్క్ బెంచీలు, క్రీడాకారులకు టీ షర్టులను బహుమతిగా అందించారు ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ ఎంఎ రహీం మా గ్రామంలో పుట్టడం ఏజన్మలో చేసుకున్న పుణ్యమో అంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో రహీంని ఆదర్శంగా తీసుకుని సొంత గ్రామానికి సేవ చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వట్టిపల్లి పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని వట్టిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, పాఠశాల అభివృద్ధికి సహకరించిన పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, నాయకులు కొడాల అల్వాల్ రెడ్డి చిన్నారులకు బహుమతులను ప్రధానం చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నీల మహేష్, ఏడవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, మూడవ స్థానంలో, ఉత్తమ విద్యను అభ్యసించి, ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు నగదును బహుమతిగా అందజేసారు. వారితో పాటు కోరమాండల్ ఫర్టిలైజర్స్ వారి తరపున మాజీ వార్డు మెంబర్ పోలె రమేష్, స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేసారు. స్కూల్ ప్రహరీ ఒక చోట కూలిపోవడంతో, గోడ నిర్మాణం చేయించిన వట్టిపల్లి మాజీ సర్పంచ్ ఉప్పు బుచ్చప్ప, పాఠశాల డోర్ లను తయారు చేయించిన నీల యాదయ్య, నీల మహేష్ లను ఉపాధ్యాయ బృందం సన్మానించారు. పాఠశాల అభివృద్ధి కోసం తన సహకారం అందిస్తానని, రూమ్ లు కురుస్తున్నందున, వాటి రిపేర్ కోసం సిమెంటు, ఇసుక అందిస్తానని, ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం రోజు విద్యార్థులకు బహుమతులు అందజేస్తానని బుచ్చప్ప హామీ ఇచ్చారు. గ్రామ నాయకులు నీల మహేష్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం మాదిరిగానే ప్రతి సంవత్సరం, ఏడవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన, విద్యార్థిని విద్యార్థులకు తన ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందన్నారు. అనంతరం చిన్నారులతో నృత్య ప్రదర్శనతో పాటు, పలు వేశధారణాలతో అందరిని అబ్బురపరిచారు. ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తుకు తాము గ్యారంటీ అని, విద్యాబోధనలో లోటుపాట్లు ఉండే ప్రసక్తే లేదన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలకు ఎప్పటికి పోటీ కాధన్నారు. ప్రభుత్వం మమల్ని పెట్టింది మీ పిల్లల భవిష్యత్తు కోసమేనని, తల్లితండ్రులకు ఉపాధ్యాయ బృందం ఎప్పటికి జవాబుదారిగా ఉంటామన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం గ్రామస్థులు, నాయకులు అందరూ సపోర్ట్ చెయ్యడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షమాచారి, నాయకులు కొంపల్లి నాగరాజు, తుప్పరి యాదయ్య, సల్మాన్, అబ్బాస్, నరేష్, ఉపాధ్యాయులు, నాగయ్య, మంజూల, బాలాజీ, పల్లవి, సుచరిత పాల్గొన్నారు.

# మనదేశ భవిష్యత్తు మన బాలలపైనే ఉంది : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై మరో ముందడుగు**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** స్వతంత్ర ఫలాలను భావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.. భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు..ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా మన కోసం మన దేశం కోసం పనిచేసినట్లైతే రాబోయే రోజుల్లో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుందన్నారు..పాఠశాల భవనాలు దేవాలయాలుగా ఉండాలి ..ఎమ్మెల్యే మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళి తో కలిసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు..మండల కేంద్రాల్లో నిర్మించే క్లస్టర్ పాఠశాల ట్రెడిషనల్ హిస్టారికల్ భవనాల లాగా ఉండేలా ప్రణాళికలు రూపొందించబోతున్నామన్నారు..గ్రామస్థులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , వివిధ మండలాల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధి లో గల పోలీస్ స్టేషన్ నందు జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఐ కె .నాగరాజు ఈ కార్యక్రమంలో ఎస్సై మామిడి రవికుమార్ పోలీస్ సిబ్బంది , మరియు స్థానిక నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు మండల ప్రజా పరిషత్ కార్యాలయం: చిట్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాతీయ స్వాతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది ఎస్ పి జయలక్ష్మి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జెండా ఆవిష్కరణ చేశారు కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు జీ మనోహర్, పంచాయతీరాజ్ ఏఈ కె సందీప్ రెడ్డి, మరియు కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## హైదర్ నగర్ లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (క్రైమ్ మిర్రర్) :** భారత 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదర్ నగర్ (123) డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగురవేసి జెండా వందనం స్వీకరించి, అందరికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదర్ నగర్ లోని మదర్సా స్కూల్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. తదనంతరం సమతా నగర్ కాలనీ లోని కార్పొరేటర్ కార్యాలయంలో వెస్టర్న్ హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్, జై భరత్ నగర్ కాలనీ, హెచ్ఎంటీ హిల్స్ కమ్యూనిటీ హాల్ మొదలగు చోట్ల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికి, అలానే హైదర్ నగర్ డివిజన్ ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు. యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో, గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే మనం పిలుస్తున్న స్వేచ్ఛ వాయువులు

- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (క్రైమ్ మిర్రర్) :** నాటి స్వాతంత్ర యోధుల పోరాట ఫలితమే నేడు మనం పిలుస్తున్న స్వేచ్ఛావాయువులు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రమేష్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలోను స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నాయకుల సేవా నిరతిని గుర్తుంచుకొని దేశ అభివృద్ధి కోసం వారి బాటలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# స్వరాజ్యమే లక్ష్యంగా అహింస పద్ధతిలో నాడు అనుసరించిన విధానాలు, చేసిన పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం

- స్వాతంత్ర్య పోరాటంలో మహానుభావుల సేవలు చిరస్మరణీయం
- ఎంతో మంది మహనీయుల త్యాగల ఫలితమే స్వాతంత్ర్య వేడుకలు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని పలు డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ చైతన్య స్కూల్ కూకట్ పల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరైన స్వాతంత్ర సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణపాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి సమకూర్చి పెట్టారని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని అన్నారు. బానిస సంకెళ్ళు తెంచుకొని సాధించుకున్నఈ స్వాతంత్ర్య భారతాన్ని, రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్చిన్నం చేయడానికి ప్రయతిస్తున్నాయని, వారి నుంచి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్వాతంత్ర పోరాట వీరులను స్మరిస్తూ.. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్తేజ పూర్వకమైన దేశ భక్తి గేయాలతో అందరిని అలరించాయి. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ శ్రీనివాస్ రెడ్డి, విజయ గణపతి ఆలయ చైర్మన్ రాకేష్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమంత్, అశోక్, విఠల్ రెడ్డి, నరసింహ యాదవ్, జమీల్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్, శ్రీనివాస్ రెడ్డి, ఆదిరెడ్డి, కనకయ్య, కలికోట శంకర్, మహేష్, బండి సుధా, స్వరూప గౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, శివ కుమార్ గౌడ్, ప్రసన్న, భరత్, రాము గౌడ్, జెల్ల శివ, పర్వేజ్, జాన్ దేవదానం, జివిన్, అంజిరెడ్డి, శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ ఐ పద్మజ, కోఆర్డినేషన్ మురళి కృష్ణ, ప్రిన్సిపాల్ సునీల, డీన్ శ్రీనివాస్, ఇంచార్జిస్ సంతోష్, దుర్గ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమరయోధుల త్యాగాలను మరవద్దు...



- పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (క్రైమ్ మిర్రర్) :** దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన సమరయోధుల త్యాగాలను మరవద్దని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం లో భాగంగా బస్తి లోని పలుప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాల్లో హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి. నరసింహా ముదిరాజ్ పేర్ని ధర్మారావు, కె.వి.రాజు అంతరాములు, ఎం. శ్రీనివాస్, ఏ ప్రభాకర్, ఆర్ తిరుపతిరెడ్డి, పి. శంకర్ రెడ్డి, తాటి కిరణ్, జి శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, మోహన్ రెడ్డి, బాల్రెడ్డి, చంద్రయ్య, పందు గౌడ్, ముత్యం వెంకటరెడ్డి, వీరయ్య, రాజయ్య, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, ప్రభాకర్ ప్రకాష్, ఎల్లయ్య, నరసింహ, రామకృష్ణ, డి తిరుపతిరెడ్డి, వి యాదవ రెడ్డి, లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, వీరేశం, కె యాదగిరి, పి. లక్ష్మి, అరుణ, లత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండాను ఆవిష్కరించిన జనంపల్లి పురేందర్ రెడ్డి




**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 ఆగస్ట్ స్వాతంత్ర జండా వందన వేడుకలు అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్రరావు సమక్షంలో జండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జె పురందరెడ్డి మాట్లాడుతూ మనకు స్వాతంత్రం తెచ్చిన మహానుభావులను కొనియాడుతూ వారి కృషి వల్ల భారత దేశం ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. కావున స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మేధావులు, పెద్దలకు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి, జి ప్రసాద్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కిషోర్, మూర్తి, పురుషోత్తం, జి రాఘవేందర్, బాబ్జి, సూర్యనారాయణ, శ్రీధర్, గణేష్, యూత్ కమిటీ సభ్యులు తదితరులు జెండావందన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎందరో వీరయోధుల ప్రాణత్యాగాల ఫలం మన స్వతంత్ర భారతం

- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (క్రైమ్ మిర్రర్) :** వీరయోధుల ప్రాణత్యాగాల ఫలం మన స్వతంత్ర భారతదేశం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గాజులరామారం చౌరస్తా వైఎస్ఆర్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ.. ఆయన ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినం అని అన్నారు. మన దేశ అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ద

## ఆర్ ఎన్ సి సిహాస్పిటల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సిఐ నరసింహారాజు




**కూకట్ పల్లి, ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో గల ఆర్ ఎన్ సి హాస్పిటల్ లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలానగర్ సిఐ నర్సింహ రాజు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎన్ చైర్మన్ డాక్టర్ చేపురి రమేష్, ఆపరేటింగ్ మేనేజర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ లో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటలు చేసిన మహానుభావులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి
- పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (క్రైమ్ మిర్రర్) :** భారతదేశ స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన మహానుభావులను ప్రతి ఒక్కరు స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మనం సంతోషంగా,స్వేచ్ఛగా ఉన్నామంటే అలనాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలితమే అని అన్నారు. భారతీయులం ప్రతీ ఒక్కరం వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి హనుమంత రెడ్డి, చర్ల రామకృష్ణా రెడ్డి, మాయ రాజయ్య, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, వావిల్ల బుగ్గయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, డాకురి అక్కి రెడ్డి, మాయ బాలనర్సయ, శరత్ రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, రొండ్ల రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ రెడ్డి, దొడ్ల సాయిరెడ్డి, అమర్నాథ్ యాదవ్, కృపాల్ రెడ్డి, రమేష్ గుప్త, మోహన్ రెడ్డి, వీరన్న, సాయి బాబ, మల్లేష్ యాదవ్, రాజిరెడ్డి, యాదగిరి వడ్డెర, రొండ్ల మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెస్త్రీ, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేన రెడ్డి, మల్లా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, స్వామి, నరసింహ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, వెంకటేష్,రవి, దామోదర్ రెడ్డి, బాల శౌరి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, రాములు, నాగరాజు, సోమనర్సయ్య, కొల వేంకటేశ్వర రావు, దశరథ్, వెంకట్ రెడ్డి, రవి, భాస్కర్, లక్ష్మమ్మ యాదవ్, కృష్ణారెడ్డి, భూలక్ష్మి, ప్రకాష్, సోమి రెడ్డి, రాజు ఇతర కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# లార్డ్స్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వినాయక హిల్స్ లోని లార్డ్స్ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు కృష్ణాష్టమి పురస్కరించుకొని శ్రీకృష్ణుడు, రాధా గోపికల వేషధారణతో చేసిన కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశ సరిహద్దులలో సైనికులు చేసిన పోరాటాలను గుర్తు చేసే విధంగా విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో దేశభక్తిని ఉప్పొంగిచే విధంగా చేశాయి. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యా సంస్థల చైర్మన్ సిద్ధల బీరప్ప, వైస్ చైర్మన్ బేర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహానుభావులు తమ జీవితాలను త్యాగాలు చేశారని, వారి త్యాగ ఫలితంతో నేడు మనం స్వేచ్ఛ స్వాతంత్రాలతో జీవిస్తున్నామని తెలుపుతూ పాఠశాలలు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడమే కాకుండా దేశ అభ్యున్నతికి దోహదపడే విధంగా నిలబడాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, ఇన్చార్జి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో... రెపరెపలాడిన మువెన్నెల జెండా

- విద్యార్థుల దేశభక్తి గీతాలతో మార్మోగిన వేడుకలు
- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు
- అంబరాన్ని తాకిన 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు
- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగగాథలను గుర్తు చేసిన ఉపాధ్యాయులు

**గార్లదిన్నె, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** లోలూరు గ్రామం నందు హర్ష టయోటా షోరూం ఎదురుగా ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించారు . ముందుగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సీ.ఈ.ఓ ప్రతాప్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సీఈవో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ...రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు, ప్రజలకు వివరించలనే ఆలోచన దృక్పథం గొప్పదని అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ , నిరుపేద ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు రాజ్యాంగాన్ని రచించారు అని, పరిపాలనకు, ప్రజలకు రాజ్యాంగం దిక్సూచి అని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వివక్షతను రూపుమాపడానికి రాజ్యాంగంతోనే సాద్యం అయిందని అన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని చదివి విలువలను తెలుసుకొని నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పాఠశాల సీఈఓ అన్నారు . ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ కార్యక్రమంలో భాగంగా ఆటలు, వ్యాసరచనలు, వకృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గర్వపడే ఉపన్యాసాలతో నృత్యాలు, దేశభక్తి గేయాలతో దేశ వైభవాన్ని ప్రతిబింబించి స్టూడెంట్ చూపురులకు అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో జి.ఎం రామసుబ్బారెడ్డి ,సీఈఓ ప్రతాప్ రెడ్డి , ఏజీఎం శంకర్ నారాయణ , ప్రిన్సిపాల్ ఈశ్వర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన వైద్య శాఖ అధికారి డాక్టర్ కళ్యాణి**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, భారత దేశం 79వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి. కళ్యాణ్ ముప్వన్నెల జెండా ఎగురవేశారు. ఎందరో త్యాగ త్యాగమూర్తులు తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ పాలకులకు రొమ్ము విరిచి ఎదురొడ్డి పోరాడి సాధించిన స్వాతంత్రం వల్లనే ఈరోజు మనం ఇంత స్వేచ్ఛగా ఉంటున్నామని గుర్తు చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్ ఖన్నా, వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ మల్లికార్జున్, సోనాజీ (హెచ్ఈఓ ), లక్ష్మి (హెచ్ వి), సత్యనారాయణ (హెచ్ఏ), స్వప్న, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసీ ఆఫీసర్లు, డిఈఓ, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, కాంటిజెంట్ వర్కర్లు పాల్గొన్నారు.

## ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో ఆధ్వర్యంలోఅంబరాన్ని తాకిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గీతాలు,ఉపన్యాసాలు, దేశభక్తి గీతాలపై నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కర చారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఫలితాలను సంపాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని మన భారతదేశం స్వాతంత్రం కొరకు పోరాడిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకొని భారతదేశాన్ని ఇంకా ఉన్నత స్థాయిలో నిలపాలని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ అమనగల్లు:** సూర్యలక్ష్మి కాటన్ మిల్ నందు శాసనసభ్యులు నారాయణ రెడ్డి మరియు ఐఎన్ టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు రంగారెడ్డి జిల్లా ఐఎన్ టియూసి అధ్యక్షులు ఎంగలి ప్రసాద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ %ణతీ% అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి కార్మిక రంగానికి కార్మికులకు %×చీఖజ% అండగా ఉంటుందని ప్రసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యాట నర్సింహా గీత మండల.పట్టణ అధ్యక్షులు మానయ్య జగన్ రాములు జగన్ ఎంపీపీ విజయ్.శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు కృష్ణ మైసయ్యరాములు, అంజయ్యరవీందర్ ఖాదర్ దనంజయ కరీం మల్లేష్ శీనునాయక్ అలిమ్ నాజర్ ఫెరోజ్ ఫరీద్ నాయకులు



గోపాల్ రాగ్య నాయక్ అలీం.రాఘవేందర్ సురేష్ నాసర్.రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రెపరెపలాడిన జాతీయ త్రివర్ణ పతాకం**

**వాజేడు, ఆగస్టు 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. 1947వ సంవత్సరం ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందిన జ్ఞాపకార్థంగా జరుపుకుంటారు. ఈ రోజున దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి గీతాలు పాడుతారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటారు. మండలకేంద్రంలోని తహసీల్దార్, మండల ప్రజా పరిషత్, పోలీస్ స్టేషన్ లతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాలలు, బ్యాంక్ లు, ఐకెపి, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రవేట్ సంస్థలలో ఆయా కార్యాలయాల అధికారులు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలను పంచారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ శ్రీనివాసరావు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యం నుండి భారతదేశం 1947వ సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందడానికి మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి, లాలా లజపతి రాయ్, రాణి లక్ష్మీ బాయి, బాల గంగాధర్ తిలక్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి మహానుభావులు నిస్వార్థ కృషితో బ్రిటిష్ పాలన నుండి స్వేచ్ఛ పొందడానికి వారు చాలా త్యాగాలు చేయాల్సి వచ్చిందని, స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యాన్ని కూడగట్టుకుని స్వాతంత్ర్యం పొందారని, ప్రజలందరూ ఆనందంగా, ఆత్మగౌరవంతో, సమానత్వంతో జీవించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ఉన్నతికి పాటుపడుదామని, ప్రతి



పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలని, స్వాతంత్ర్య భారతం వెల్లివిరుస్తోందని, రాజ్యాంగ స్ఫూర్తి మువ్వన్నెల జెండాకి సగర్వంగా సలాం చేస్తుందని, మండల ప్రజలందరికీ, ఉద్యోగస్తులకు, విద్యార్థులకు, మేధావులకు అఖండ భారతజాతికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడు, ఎస్ఐ లు జక్కుల సతీష్, గుర్రం కృష్ణ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# త్యాగమూర్తుల పోరాట ఫలితమే నేటి స్వేచ్ఛ స్వాతంత్రాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్, నాదర్ గుల్, మల్లాపూర్ లోని పలు కాలనీలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా కాలనీలలో పర్యటించిన మాజీ మేయర్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితమే మనం ఈరోజు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని, ఎందరో దేశం కోసం ప్రాణాలను సైతం విడిచిపెట్టారని అటువంటి వారిని మనం ఈ సందర్భంగా స్మరించుకోవాలని అన్నారు. దేశం పట్ల గౌరవం కలిగి ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, కాలని కమిటి సభ్యులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**చౌటుప్పల్, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆవరణలో సంఘ అధ్యక్షులు దేప శ్యాంసుందర్ జాతీయ జెండాను ఎగరవేసి, సంఘ సభ్యులతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ మాట్లాడుతూ సంఘ సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, ఉపాధ్యక్షుడు రాచర్ల ఈశ్వర్, కార్యవర్గ సభ్యులు కంచర్ల మధుసూదన్, దౌడి రాజు, ఎల్లంకి దిలీప్,సీనియర్ సభ్యులు అత్తపురం భూపాల్ రెడ్డి,బొంతల ఓంప్రకాష్,ఈడుదుల ఐలయ్య,




మునుకుంట్ల నర్సింహా గౌడ్, మల్కాజిగిరి బాబు,బుర్ర ముత్యాలు గౌడ్,దేపి నాగేష్,పబ్బు శ్రీనివాస్ గౌడ్,దౌడి యాదగిరి, ఈడుదుల మస్తాన్,మొగిలి మహేందర్,నెల్లికంటి హరిప్రసాద్, నాగేష్,అశోక్, బాబు, వేంకటేష్, కేశవ్,పరమేష్,శివ కుమార్ గౌడ్, లింగస్వామి, విజయ్,గణేష్, సైదులు,శ్రీకాంత్ శివ చారి,సాయి నేత, నరేష్,శివ క్రిష్ణ,సాయి,అరుణ్. అభి.బాలు,హర్ష తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి మహేశ్వరం నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజకు 79వ స్వాతంత్ర దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి,దీప్లాల్ చౌహాన్, శ్రీను నాయక్, అనిల్ యాదవ్, లావణ్య బీరప్ప, మేకల రవీందర్ రెడ్డి, బొక్కా రాజేందర్ రెడ్డి, రజాక్, సునీత బాలరాజ్, రామన్, నవీన్, భరత్, దయానంద్, గోపి యాదవ్, భూపేష్ గౌడ్, విజయలక్ష్మి, గీత, వెంకటేష్, గిరి, రాజు, అంజయ్య, మాధవి,



అండాలు, స్నేహలత, మాధవి, లతా శేఖర్, స్వప్న, మాదరి రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మహేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైద్య సిబ్బంది

**వాజేడు, ఆగస్టు 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కొమరం మహేందర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వైద్యాధికారి మహేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.



# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ఐ కృష్ణ ప్రసాద్ కు సత్కారం

**వాజేడు, ఆగస్టు 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ రామాంజనేయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లు, ఓనర్ లు అందరూ కలిసి వాజేడు మండలంలోని పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ కు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆటో యూనియన్ తరపున తిప్పనపల్లి రాము మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లకు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ మాకు తగు జాగ్రత్తలు చెప్తూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, అతివేగంగా నడపరాదని తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపి సహకరిస్తున్నారని అన్నారు. అనంతరం ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ లు, పర్మిట్, డ్రైవర్లకు లైసెన్సులు తప్పనిసరి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తిప్పనపల్లి రాము, బచ్చు నాగరాజు, పూజారి సత్తిబాబు, ఆటో డ్రైవర్లు ఉన్నారు.



# అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుండమల్ల సతీష్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కట్ట గాలిబ్ రోషన్, గుండమల్ల రమేష్, మల్లేష్, శ్యామ్ ప్రసాద్,కట్ట నర్సింగ్ రావు,బౌరేష్,మందుగుల శీను,బాలకృష్ణ పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన లయన్స్ క్లబ్




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** పేద విద్యార్థులకు చేయూతనిస్తుందుకు ,ప్రోత్సాహం కల్పించేందుకు లయన్స్ క్లబ్ మునుగోడు తొలి అడుగువేసింది. నిరుపేద 8 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేశారు..ప్రెసిడెంట్ నారబోయిన రవి ముదిరాజ్ మాట్లాడుతూ..ముందు ముందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యములో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చేయుతనిస్తాం అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి,ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లయన్ పాలకూరి నరసింహా గౌడ్, ట్రెజరర్ లయన్ మిరియాల వెంకటేశం,1 వ వైస్ ప్రెసిడెంట్ మిరియాల వెంకటేశ్వర్లు, 2 వ వైస్ ప్రెసిడెంట్ అనంత స్వామి గౌడ్,లయన్ మిరియాల శ్రీనివాస్, లయన్ నారబోయిన సుధాకర్,లయన్ కుమారస్వామి,లయన్ మిరియాల మధుకర్ , లయన్ కొంగరీ కృపానంద్,,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, కూన్ రెడ్డి సత్తిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.




స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయా ఆవరణలో జాతీయ జెండా ఎగరవేసిన ఇంచార్జ్ కమిషనర్ వాణిరెడ్డి (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)